క్లుప్తంగా

డాక్టరేట్ ప్రదానం



కేసముద్రం: మండల కేంద్రం లోని కిష్టాపురం కాలనీకి చెందిన నల్లగొండ అశోక్ హైదరాబాద్ జేఎన్‌టీయూలో డాక్టరేట్ పట్టాను జేఎన్‌టీయూ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దిలీప్‌కుమార్ చేతుల మీదుగా మంగళవారం అందుకున్నాడు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నెహ్రూసెంటర్: అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సీఐటీయూ పట్టణ కమిటీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.. స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పనిభద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాజు, రాజమౌళి, నాగన్న, శ్రీను, గుట్టయ్య, రాధిక, వెంకన్న, రవి, రాములు, బాలు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయండి

గూడూరు: మండల కేంద్రంలో నవంబర్ 2వ తేదీన జరిగే బీజేపీ ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభలో హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొంటున్నారని, సభను విజయవంతం చేయాలని మాజీ జెడ్పీటీసీ నాయిని ధర్మారెడ్డి, మండల అధ్యక్షుడు మోతీలాల్ నాయక్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రాచకొండ కొమురయ్య, సమ్మెట సుధాకర్‌గౌడ్, మేరెడ్డి సురేందర్, బొప్పిడి చంద్రశేఖర్‌రెడ్డి, గుండెబోయిన మల్లేష్‌యాదవ్, మేరుగు మల్లయ్యగౌడ్, మోదీన్‌నాయక్ పాల్గొన్నారు.

'ప్రజావ్యతిరేక పార్టీలను ఓడించండి'



నెహ్రూసెంటర్: ప్రజావ్యతిరేక, అవినీతి పాలక పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు అన్నారు. జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. కాగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ అసెంబ్లీ అభ్యర్థిగా భట్టు బిన్నమ్మను ప్రకటించారు.

'ఎర్రబెల్లిని' గెలిపించాలి

పెద్దవంగర: పదిహేనేళ్లుగా అండగా నిలిచి ఆపదలో ఆదుకున్న మంత్రి ఎర్రబెల్లిని గెలిపించాని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎన్ఆర్ఐ సునీల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అవుతాపురం, పడమటి తండా, రాజ్‌మాన్ సింగ్ తండాల్లో గడపగడపకు బీఆర్‌ఎస్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రామచంద్రయ్య శర్మ, సోమనర్సింహారెడ్డి, యాదగిరి రావు, పాకనాటి సోమారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కమలాకర్, బానోతు వెంకన్న, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

పంట కాల్వలో వింతచేప



గార్ల: గార్ల పెద్దచెరువు సంగ్లో పంట కాల్వలో ఓ రైతుకు మంగళవారం వింతచేప లభ్యమైంది. చేపను డెవిల్ ఫిష్ (దయ్యం చేప) అని స్థానిక ముదిరాజ్ కులస్తులు పేర్కొంటున్నారు. చేపను ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా

మహబూబాబాద్: ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వ్యవహరిస్తున్న తీరు ఇష్టం లేకనే బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు వార్డు మాజీ సభ్యుడు ఎడ్ల రమేష్, 18 వవార్డు అధ్యక్షుడు ఎస్.వెంకన్న పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం 17,18 వార్డుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బీమ్ సింగ్, కొమురయ్య, శ్రీనివాస్, రంజిత్, మల్లేష్, పాషా, రాము మురళి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి శివారు మాలోతు తండాకు చెందిన చిన మక్తు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్యా మక్తు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించాడు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు ఆయూబ్‌పాషా, ఎంపీటీసీ భర్తాపురం ఉదయమ్మ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కొమిరెల్లి ఉన్నారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళి

మహబూబాబాద్ రూరల్: స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా పని చేయాలని అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ అర్బన్ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. తేజావత్ బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ రవినాయక్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్‌లో కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భూక్యా తారాచంద్, ఎల్లావుల హరికృష్ణ, ఖాదర్‌బాబా, ప్రవీణ్, వీరస్వామి, రాజశేఖర్ పాల్గొన్నారు.

గార్ల: గార్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, మండ రాముగౌడ్, గుండా వెంకట్‌రెడ్డి, శంషాద్‌బేగం, భూక్యా నాగేశ్వరరావు, ఎద్దు రవి, కోల కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

కేసముద్రం: ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రావుల మురళీ, సుధాకర్, ఎండి.తాజుద్దీన్, వోలం రమేష్ పాల్గొన్నారు.

గూడూరు: దివంగత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూనావత్ రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎండి.యాకూపాష, చంటి స్వామి, తండ యాకాంబ్రంగౌడ్, వెంకన్న పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: ఇందిరా గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



గార్ల: నివాళులర్పిస్తున్న నాయకులు



డోర్నకల్: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కేసముద్రం: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గూడూరు: నివాళులర్పిస్తున్న నాయకులు

కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం..

● పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి యశస్వినిరెడ్డి

పెద్దవంగర: బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేద్దామని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి హనుమాండ్ల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పోచంపల్లి, టీక్యా తండాకు చెందిన పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఝాన్సీరెడ్డి, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, రంగు మరళిగౌడ్, ముత్యాల పూర్ణచందర్, అనపురం శ్రీనివాస్, సీతారాం నాయక్, పన్నీరు వేణు, వినోద్, సతీష్ పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే..

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేస్తామని మానుకోట నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం మురళీనాయక్ వాకర్స్‌తో వాకింగ్ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరుగా గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉదయ్ చందర్, నారాయణ, సురేష్, ఎండి.ఖలీల్ పాషా, వెంకటాచారి, శ్రీధర్, చారి వాకర్స్ పాల్గొన్నారు.



పెద్దవంగర: యశస్విని సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలి

మహబూబాబాద్ రూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని అర్బన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అంజయ్య సమక్షంలో 11వ వార్డు, 23వ వార్డు నుంచి బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు పార్టీలో చేరారు.

కాంగ్రెస్‌లో చేరిక

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాలిక్ చౌహాన్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళీనాయక్, ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరాడు.

ఓటు అడిగే హక్కు నాకే ఉంది

● డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్

నర్సింహులపేట/దంతాలపల్లి: నియోజకవర్గం దేవాలయమని.. ప్రజలు దేవుళ్లని.. పూజారిగా సేవ చేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్.రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు తనకే ఉందన్నారు. మీ ఆశీర్వాదంతో వచ్చే 5ఏళ్లు సేవ చేసి, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకొని రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, సీనియర్ నాయకులు టేకుల యాదగిరిరెడ్డి, బండ బిక్షంరెడ్డి, ప్రజాప్రతినిధులు శంకర్, దేవేందర్, మధుసూదన్ రెడ్డి, రవినాయక్, జగదీశ్వర్, సత్తిరెడ్డి, రజిత, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ ఉమా, మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, సహకార సంఘం చైర్మన్ సంపెట రాము, మల్లారెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపు కోసం ప్రచారం

కురవి: సీరోలు మండలం కాంపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్ రెడ్యానాయక్

డోర్నకల్: ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కృషితోనే డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైందని బీఆర్‌ఎస్ మండల నాయకుడు పోడిశెట్టి రామనాథం తెలిపారు. సీరోలు మండలం మన్నెగూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు విజయపాల్‌రెడ్డి, నాయకుడు రామ్మూర్తి పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: డోర్నకల్ నియోజకవర్గంలో 40ఏళ్లుగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేసిన అభివృద్ధే ఆయనను అత్యధిగా మెజార్టీతో గెలిపిస్తుందని జెడ్పీటీసీ తేజావత్ శారద అన్నారు. మరిపెడ మండలం మూలమర్రితండా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌నాయక్, రఘు పాల్గొన్నారు. మండలంలోని ఎడ్జెర్ల గ్రామంలో బీఆర్‌ఎస్ బీసీ సంఘం మండల అధ్యక్షుడు గడ్డం శ్రీను ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

మద్యం షాపులపై దాడులు

గార్ల: మండలంలోని సీతంపేట గ్రామంలో బెల్ట్ షాపుపై పోలీసులు దాడి చేసి మద్యంను స్వాధీనం చేసుకొని నిర్వాహకుడు సయ్యద్ అహ్మద్‌పై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న మంగళవారం తెలిపారు. దాడుల్లో సిబ్బంది శ్యామ్, శ్రీనివాస్, రాము, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలోని మూడు మద్యం షాపులను మంగళవారం తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

గుడుంబా పట్టివేత

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన తనిఖీలలో ఓ మహిళ వద్ద ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనపర్చుకున్నట్లు డోర్నకల్ ఎస్సై ఝాన్సీ తెలిపాడు. ముల్కలపల్లిలో తనిఖీలు నిర్వహించి భూక్యా విజయ అనే మహిళ వద్ద ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనపర్చుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దంతాలపల్లి: మండలంలో గుడుంబా స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపాడు. మండలంలోని పెద్దముప్పారం, గ్రామంలో గుడుంబా, బెల్టు షాపులపై దాడులు నిర్వహిస్తున్న క్రమంలో ఓ ఇంట్లో గుడుంబా తయారు చేస్తున్నారనే పక్కా సమాచారంతో దాడిచేయగా 15 లీటర్ల గుడుంబా దొరికిందన్నారు. గుడుంబా తయారు చేస్తున్న కొండ వెంకన్న పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. కాంగ్రెస్ నాయకులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నాడు.

జాతీయ సమైక్యతా దినోత్సవం



మహబూబాబాద్ అర్బన్: ర్యాలీ నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు



గూడూరు: జగన్నాయకులగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో..

భారత తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ సమైక్యతా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వల్లభాయ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

- సాక్షి నెట్‌వర్క్



నెల్లికుదురు: వల్లభాయ్ పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

సెల్‌టవర్ ఎక్కిన ఇద్దరు వ్యక్తులు

కాంగ్రెస్‌లో ప్రాధాన్యం ఇవ్వడం లేదని నిరసన

కేసముద్రం: కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదంటూ ఇద్దరు కాంగ్రెస్ నాయకులు సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన సంఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఇనుగుర్తి గ్రామానికి చెందిన గుజ్జునూరి వినోద్, దేవులపల్లి ప్రవీణ్ అనే వ్యక్తులు, తమకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం దక్కడంలేదంటూ గ్రామంలో గల సెల్‌టవర్ ఎక్కి నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి, పోలీస్‌సిబ్బందితో, టవర్ వద్దకు చేరుకుని కిందికి దిగాలంటూ ఇద్దరు వ్యక్తులకు ఎస్సై సూచించాడు. కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ ఇక్కడి రావాలని, అప్పటి వరకు తాము కిందకు దిగమని తెలిపారు. దాదాపు రెండు గంటల పాటు టవర్ మీదే ఉండగా, చివరకు ఎస్సై నచ్చజెప్పడంతో ఆ ఇద్దరు కిందకు దిగారు.

వైద్యసేవలు మెరుగుపర్చాలి



పెద్దవంగర: వడ్డెకొత్తపల్లిలో రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారి

పెద్దవంగర: పల్లె దవాఖానాకు వచ్చే రోగుల పట్ల సేవాభావంతో వ్యవహరించాలని హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రామ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలోని పల్లె దవాఖానాను ఆయన సందర్శించాడు. పలు రికార్డులను పరిశీలించారు. మందులు, రక్తనమూలకు సంబంధించిన పరికరాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మురళీధర్, వైద్యులు జ్వలిత, మీరాజ్, మానస, సీహెచ్‌ఓ కృష్ణార్జున్, డీపీఓ రక్మిద్దీన్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలం గున్నెపల్లి గ్రామంలో మంగళవారం పల్లెదవాఖానాను నేషనల్ క్వాలిటీ కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈసందర్భంగా హెల్త్ వెల్నెస్ రాష్ట్ర నోడల్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 12 పల్లె దవాఖానాల్లో గున్నెపల్లి దవాఖానాను మొదట ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మురళీధర్, డాక్టర్ జ్వలిత, మిరాజ్, చైతన్య పాల్గొన్నారు.

సమస్యలపై ఏఐటీయూసీ పోరాటం

నెహ్రూసెంటర్: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ అలుపెరుగని పోరాటాలు చేస్తోందని సంఘం జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీరభవన్‌లో సంఘం జెండాను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, నర్ర శ్రావణ్, మంద శంకర్, జక్కరయ్య, పెరుగు కుమార్, మహమూద్ పాల్గొన్నారు.

పాలకులకు బుద్ధి చెప్పాలి

కురవి: కార్పొరేట్లకు దాసోహమై కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం జెండా గౌరవ అధ్యక్షుడు బుడమ వెంకన్న ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు పోగుల శ్రీనివాస్, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య పాల్గొన్నారు.



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న అజయ్‌సారథిరెడ్డి

కేసముద్రం: మండలం కేంద్రంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మంద భాస్కర్, మండల అధ్యక్షుడు చొప్పరి శేఖర్, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కేంద్ర బలగాల కవాతు



చిన్నగూడూరు: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని మరిపెడ సీఐ ఎల్.రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీఏపీఎఫ్ బలగాలు కవాతు నిర్వహించాయి.

కరపత్రాల ఆవిష్కరణ

నర్సింహులపేట: డోర్నకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ భూపాల్ నాయక్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ ఆదివాసీ రాష్ట్ర వైస్ చైర్మన్ కర్నావత్ గాంధీనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆడబిడ్డల వేడుకోలు కరపత్రాలను ఆవిష్కరించారు.

జారిపడి మహిళ మృతి

మరిపెడ రూరల్: మండలంలోని వీరారం గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకట్‌నాయక్ తండాకు చెందిన గిరిజన ధరంసోత్ పార్వతి (55) మంగళవారం ఇంట్లో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ పార్వతి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా సమన్వయ సమితి సభ్యులు జర్పుల కాలునాయక్, హరినాయక్, మునేష్ ఉన్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామానికి చెందిన కందిపాటి రాము అనేవ్యక్తి అనారోగ్యానికి గురికాగా, వైద్యఖర్చుల కోసం మంగళవారం మిత్రులు, గ్రామస్తులు కలసి బాధిత కుటుంబానికి రూ.24వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో ఉదయ్, యాకయ్య, శరత్, సురేష్, హరీశ్, అనిల్, ముఖేష్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

నెహ్రూసెంటర్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి వర్గీకరణ చేపట్టాలని ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక అన్నారు. నవంబర్ 4వ తేదీన జిల్లాలో జరిగే రథయాత్ర విజయవంతం చేయాలని జిల్లా కేంద్రంలోని మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు.

కొమురం భీంకు నివాళి

బయ్యారం: కొమురం భీం వర్ధంతి సందర్భంగా మంగళవారం బయ్యారంలోని ఆయన విగ్రహానికి తుడుందెబ్బ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కొర్స నరేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి

నెహ్రూసెంటర్: నవంబర్ 2వ తేదీన హైదరాబాద్‌లోని నాగోల్‌లో జరిగే విశ్వబ్రాహ్మణ సంఘం మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు బండోజు ఉపేంద్రాచారి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో సంఘం సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో దేవేందర్, వేణు, వెంకటేశ్వర్లు, వెంకన్న, సోమయ్య, సుదర్శనాచారి, పాండురంగాచారి, పూర్ణాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఆల్వార్ దాస్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు సుంకరి ఆల్వార్ దాస్ జయంతి వేడుకలను కాలోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డోలి సత్యనారాయణ, గౌరవ సలహాదారులు మైన శ్రీనివాస్, అధ్యక్షుడు నామిరెడ్డి వెంకటరెడ్డి, కోశాధికారి పట్టాభి లక్ష్మయ్య, సమన్వయకర్త సోమ విష్ణువర్ధన్, సభ్యులు హతియానాయక్, తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఒకరికి జైలు

నర్సింహులపేట: మండలంలోని కొత్తతండాకు చెందిన బానోతు కీరు ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో నిందితుడు చాగంటి మహేష్‌కు ఒక సంవత్సరం జైలు శిక్ష పడిందని ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. అరునెలల క్రితం కీరు ఇంట్లో బంగారు, వెండి నగలు దొంగతనం జరగగా ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేసి చాగంటి రాజును మంగళవారం తొర్రూరు కోర్టులో హాజరుపరచగా నిందితుడికి సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.200 జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపాడు.

పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

తొర్రూరు: పాస్టర్స్ అసోసియేషన్ మండల నూతన కమిటీని మంగళవారం డివిజన్ కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నిరీక్షణరావు, ఉపాధ్యక్షుడిగా జె.జాన్సన్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమోహన్, సంయుక్త కార్యదర్శిగా విక్టర్ పాల్, కోశాధికారిగా జీవన్‌పాల్, గౌరవ అధ్యక్షుడిగా దేవ సహాయం, సునీల్, శేఖర్, రాజులను ఎన్నుకున్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

మరిపెడ రూరల్: మండలంలోని వాల్యతండా గ్రామ పంచాయతీకి చెందిన రైతు బానోతు దేశ్య మంగళవారం వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయం వ్యవసాయ క్షేత్రానికి ఆవును తీసుకెళ్లాడు. ఇంటికి తోలుకొస్తున్న క్రమంలో వాగులో తెగిపడి ఉన్న విద్యుత్ తీగను తాకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ రూ.60వేలు ఉంటుందని రైతు బోరున విలపించాడు.

చెరువులో చేపల మృత్యువాత



చెరువును పరిశీలిస్తున్న అధికారి నాగమణి

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గల ఊరచెరువులో చేపలు మృత్యువాత పడుతున్నాయి. ఈమేరకు ఆందోళనకు గురైన మత్స్యశాఖ సొసైటీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంగళవారం ఉప్పరపల్లి చెరువును జిల్లా మత్స్యశాఖ అధికారిని నాగమణి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చెరువులోని నీరు కలుషితంతోనే ఆక్సిజన్ అందక చేపలు మృతి చెందుతున్నట్లు తెలిపారు. డ్రెయినేజీ నీరు చెరువులోకి రాకుండా చర్య తీసుకోవాలని సొసైటీ సభ్యులకు సూచించారు. కాగా రూ.లక్ష విలువైన చేపలు మృతిచెందినట్లు సొసైటీ చైర్మన్ భద్రయ్య, కార్యదర్శి అనిల్‌కుమార్ తెలిపాడు.

అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరిక

నెల్లికుదురు: ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ చేసిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నర్సింహులగూడెం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు వనగండ్ల లక్ష్మి వెంకన్న, మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ముత్యాల సురేష్, వరిపెల్లి సురేష్‌తో పాటు మరికొంత మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వేశాల కృష్ణయ్య, ఉపసర్పంచ్ షరీఫ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అనిల్ పాల్గొన్నారు.

రెండు నియోజకవర్గాల్లో పోటీచేస్తా..

కురవి: మండలంలోని రాజోలు శివారు హరిదాసు తండా జీపీ పరిధిలోని బాలు తండాకు చెందిన నాయకుడు భూక్య బాలునాయక్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తానని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.